క్లుప్తంగా

నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ : దామరచర్ల మండలం నూనావత్‌తండా సబ్‌స్టేషన్ పరిధిలోని కొండ్రపోల్ ఫీడర్ విద్యుత్ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మను తొలగిస్తున్నందున ఫీడర్ కింద ఉన్న పలు గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ అబ్దుల్లా హబీబ్ సోమవారం తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ అబ్దుల్లా హబీబ్ సోమవారం తెలిపారు. విద్యుత్ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీజేపీ వన్‌టౌన్ కార్యవర్గం ఎన్నిక

మిర్యాలగూడ టౌన్ : భారతీయ జనతా పార్టీ(బీజేపీ) పట్టణ వన్ టౌన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వన్‌టౌన్ పట్టణ ఉపాధ్యక్షుడిగా పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మెదాల అశోక్, నక్క రవిబాబు, నాగుబండి జానాబాయి, ప్రధాన కార్యదర్శులుగా కొంగరి వెంకటరమణ, మూల రాజీరెడ్డి, కార్యదర్శులుగా వద్ది మల్లేష్, మోషం వెంకటేష్, కోల చంద్రకళ, మండల వజ్రమ్మ, కోశాధికారిగా చిర్ర రాజులను ఎన్నిక చేసినట్లు పట్టణ వన్ టౌన్ అధ్యక్షుడు బంటు గిరి తెలిపారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, బంటు సైదులు, రేపాల పురుషోత్తంరెడ్డి, సజ్జల నాగిరెడ్డిల ఆదేశాల ఎన్నుకున్నారు.

నిరాశ్రయులకు జనమైత్రి ఫౌండేషన్ చేయూత

మిర్యాలగూడ అర్బన్ : మదర్స్ డే సందర్భంగా పట్టణంలోని నిరాశ్రయులకు జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. జనమైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ.మునీర్ మాట్లాడుతూ.. సేవా క్యార్యక్రమాల్లో జనమైతిర ఫౌండేసన్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పోగుల సందీప్, అమీర్ అలీ, షాహిన్, రఫి, అనిల్, సాయినాథ్‌రెడ్డి, సత్యం, రజాక్, కార్తిక్, జరీనా, సోఫియా, అంజుమ్, రెహాన్ పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామంలో సోమవారం పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆ కంపెనీ మేనేజర్ కె.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ తెలంగాణ రైతులకు వరం లాంటిదన్నారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే రైతులకు ఒక ఎకరాకు రూ.ఒక లక్ష నికర ఆదాయం పొందవచ్చన్నారు. దేశంలో ప్రస్తుతం 10.5 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రకాశ్, రైతులు తదితరులున్నారు.

ఐద్వా నేతల ముందస్తు అరెస్టు

మిర్యాలగూడ అర్బన్ : మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే కాంటెస్ట్‌లు సోమవారం నాగార్జునసాగర్ బుద్ధవనం సందర్శనకు రానున్న నేపథ్యంలో అందాల పోటీలను వ్యతిరేకిస్తున్న ఐద్వా మహిళా నాయకురాళ్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఐద్వా నేతలు మాట్లాడుతూ.. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కుకూడా లేకుండా ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయడం ఏంటని, అరెస్టులతో ఉద్యమాలను ఆపాలనుకోవడం అవివేకమన్నారు. అరెస్టు కాబడిన వారిలో ఊర్మిళ, గోర్దన పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నిడమనూరు : మండలంలో పలు గ్రామాలకు చెందిన 16మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి సహకారంతో ఈ చెక్కులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండా శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసయ్య, చెర్క శ్రీను అల్లంపల్లి కృష్ణ, వీరేష్, రాజయ్య ఉన్నారు.

భవన నిర్మాణ నిధికి విరాళం అందజేత

దేవరకొండ : పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణ నిధికి రిటైర్డ్ ఉద్యోగి విజయలక్ష్మీలచ్చిరెడ్డి రూ.10వేలు విరాళంగా అందజేశారు. సోమవారం పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగదును సంఘం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంకం చంద్రమౌళి, గంగిడి దామోదర్‌రెడ్డి, లింగయ్య, పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

దేవరకొండ : ఈనెల 20న జరుగనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నూనె రామస్వామి, పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.

చెక్‌డ్యాం పనులు పూర్తయ్యేదెన్నడో..

- శశిలేటివాగుపై నిలిచిన చెక్ డ్యాం నిర్మాణ పనులు
- నిధుల మంజూరులో ఆలస్యం
- ఈవేసవిలో పూర్తికాని పనులు


అసంపూర్తిగా ఉన్న చెక్‌డ్యాం నిర్మాణం

గుర్రంపోడు : మండలంలోని శశిలేటి వాగుపై చెక్‌డ్యాంల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. మండలంలోని కట్టవారిగూడెం, కొత్తలాపురం గ్రామాల పక్కనే శశిలేటివాగుపై రూ.4కోట్ల వ్యయంతో రెండేళ్ల క్రితం చెక్ డ్యాం నిర్మాణాలు చేపట్టారు. గత వేసవిలోగా పనులు పూర్తికావల్సి ఉండగా రెండు చెక్‌డ్యాంల నిర్మాణ పనులు 50శాతం మేర పూర్తయి పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. మర్రిగూడెం మండలం నుంచి ప్రవహిస్తూ గుర్రంపోడు పక్క గుండా వెళ్తున్న శశిలేటి వాగుపై చెక్ డ్యాం నిర్మాణాలు దశాబ్దాల క్రితమే కొన్ని చోట్ల నిర్మాణాలు జరగగా అవి శిథిలమయ్యాయి. శశిలేటి వాగుపై చామలేడు గ్రామపై భాగంలో వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం, ఫీడర్ చానళ్ల నిర్మాణాలు దెబ్బతిన్నాయి. వీటి మరమ్మత్తులకు నిధుల మంజూరుకు నోచుకోవడం లేదు.

వేసవిలోనే పనులు

మండల పరిధిలోని కట్టవారిగూడెం, కొత్తలాపురం గ్రామాల పరిధిలో శశిలేటి వాగుపై నిర్మిస్తున్న రెండు చెక్ డ్యాంల పనులు అర్ధాంతరంగా నిలిచాయి. గత వేసవి నాటికి పనులు పూర్తికావాల్సి ఉంది. వాగులో వీటి నిర్మాణాలు వేసవి కాలంలో మాత్రమే పనులు జరిపించాల్సి ఉంటుంది. కంట్రాక్టర్లకు బిల్లులు ఆలస్యం కావడంతో పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తెలుస్తుంది. వర్షాకాలంలో వాగు జీవనదిలా ప్రవహించినా వేసవి వచ్చే నాటికి నిరంతరం కరెంటు, వాగు వెంట గల విచ్చలవిడి బోర్లతో వేసవి నాటికే తక్కువ లోతులోని వాగు బోర్లు నీరందించని పరిస్థితి ఏర్పడుతుంది.

మట్టికట్ట నిర్మించాలి



చెక్ డ్యాం నిర్మాణంతో పాటు కట్టవారిగూడెం శ్మశానవాటిక వరకు మట్టి కట్ట నిర్మించాల్సి ఉంది. మట్టికట్టను నిర్మించితే పక్కనే పొలాలు నీట మునగకుండా ఉండి చెక్‌డ్యాంలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. వర్షాలు పడేలోపు ప్రస్తుత వేసవిలోనైనా పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. – చాద చక్రవర్తి, మాజీ సర్పంచ్, కట్టవారిగూడెం

త్వరలో పనులు పూర్తి చేస్తాం

చెక్‌డ్యాంల నిర్మాణాలకు సంబంధించి కంట్రాక్టర్లకు గతంలోనే నోటీసులు ఇచ్చాం. వేసవిలో మాత్రమే సాధ్యమయ్యే చెక్‌డ్యాం నిర్మాణాలు పూర్తి చేసేందుకు కంట్రాక్టర్లు ఇటీవల వచ్చి పరిశీలించి చెక్‌డ్యాంల పనులు పూర్తి చేస్తామన్నారు. త్వరలో కట్టవారిగూడెం, కొత్తలాపురం చెక్‌డ్యాంల నిర్మాణాలు పూర్తి చేసేలా వత్తిడి తెస్తున్నాం. – శ్రీనివాసరావు ఏఈఈ నీటిపారుదల శాఖ

నర్సుల సేవలు వెలకట్టలేనివి


దేవరకొండ : ప్రభుత్వ ఆస్పత్రిలో నర్సులను సన్మానిస్తున్న నాయకులు

దేవరకొండ : రోగులకు వైద్య సేవలు అందించే నర్సుల సేవలు వెలకట్టలేనివని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ నర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో నర్సులను సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ నైటింగేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా నర్స్ డే జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రవిప్రకాష్, వరికుప్పల శ్రీను, లింగంపల్లి మధు, ఖాదర్‌బాబ, గందూరి లక్ష్మణ్, శాంసన్, తదితరులు పాల్గొన్నారు.


త్రిపురారంలో కేక్ కట్ చేస్తున్న వైద్యసిబ్బంది

త్రిపురారం : వైద్యరంగంలో నర్సుల సేవలు మరువలేనివని త్రిపురారం మండల వైద్యాధికారి డాక్టర్ సంజయ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నర్సుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. నర్సులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ మాట్లాడారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సిబ్బంది సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమలమ్మ, పుట్ట గోపాల్ రెడ్డి, నళిని కాంత్, ఏఎన్ఎమ్‌లు నూర్జాహన్, రాములమ్మ, వీణా, లలిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జవాన్ మురళీనాయక్ త్యాగం మరువలేనిది


మురళీనాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

మిర్యాలగూడ టౌన్ : దేశ రక్షణ కోసం వీరమరణం పొందిన భారత జవాన్ మురళీనాక్ త్యాగం మరువలేనిదని సీనియర్ జర్నలిస్టు ఖాజాహమీదుద్దీన్ అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మిర్యాలగూడ జర్నలిస్టుల సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మహ్మద్ అస్లాం, వాడపల్లి రమేష్, అయ్యూబ్, ఖాజానాజీముద్దీన్, నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, గుండా మహేష్, గద్దల జయరాజు, బోంగరాల మట్టయ్య, మంద సైదులు, జంగా లక్ష్మణ్ యాదవ్, మంద సైదులు, బాలాజీరావు, శ్రీను, కాతోజు నాగాచారి, రాచకొండ రమేష్, వీరిగినేని లక్ష్మణ్, మంద లక్ష్మణ్, హరీష్, వెంకట్, నాగభూషణం, నర్సింహ్మా, రాయంచు నగేష్, ఇటికాల శివ, బాబు, ఉమర్, రఫీ, భరత్ కుమార్ తదితరులు ఉన్నారు.

రైతులు పంటల మార్పిడి చేయాలి

త్రిపురారం : వ్యవసాయంలో పంటల సాగులో రైతులు ప్రతి కారు ఒక్క పంటనే సాగు చేయకుండా పంటల మార్పిడిపై దృష్టి సారించాలని, దీంతో చీడ పీడల ఉధృతి తగ్గుతుందని వరి పరిశోధన స్థానం కంపాసాగర్ శాస్త్రవేత్త డాక్టర్ లింగయ్య అన్నారు. సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిటకు శాస్త్రవేత్తల కార్యక్రమంలో భాగంగా త్రిపురారం మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో వివిద పంటల సాగులో రైతులు చేపట్టాల్సిన పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగయ్య మాట్లాడుతూ.. వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు తగ్గించుకుంటేనే ఆదాయం పెరుగుతుందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. యూరియా వాడకం తగ్గించుకోవాలన్నారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటిస్తు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించడం ఉత్తమన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడానికి, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఇంటిలో చెట్ల పెంపకం విరివిగా చేపట్టాలన్నారు. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయంలో యాంత్రికరణ పెరగడంతో యువత వ్యవసాయ రంగం వైపు మళ్లి ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గోపగాని విజయ భాస్కర్, మాజీ సర్పంచ్ కలగాని శ్రవణ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ గట్టు యాదగిరి, విస్తరణ అధికారి సమీర్ పాష, మట్టయ్య, లక్ష్మయ్య రైతులు పాల్గొన్నారు.


బాబుసాయిపేటలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ లింగయ్య

మృతురాలి కుటుంబానికి మంత్రి పరామర్శ


బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మాడుగులపల్లి : మండలంలోని పోరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పోరెడ్డి వెంకట్‌రెడ్డి తల్లి రంగమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు కెతావత్ శంకర్‌నాయక్, నెల్లికంటి సత్యంలు పోరెడ్డిగూడెం చేరకొని మృతురాలు రంగమ్మ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు జాలకంటి సైదిరెడ్డి, నరేందర్, ఉపేందర్, తోట సత్తిరెడ్డి, సతీష్, పుల్లెంల నరసింహులు, వెంకట్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో ప్రవేశాలకు కౌన్సెలింగ్

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు అవంతీపురం గురుకుల ప్రతిభా కళాశాల ప్రిన్సిపాల్ బి. జానునాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15న బాలురు, 16న బాలికలకు మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని గురుకుల ప్రతిభా కళాశాలలో ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులలో ప్రవేశం పొందే విద్యార్థులు పదో తరగతి మార్కుల మెమో(ఇంటర్నెట్ జీరాక్స్) స్టడీ కండక్ట్, కుల, ఆదాయ, ఆధార్, వికలాంగులైతే సంబధిత పత్రాలతో పాటు 4 కలర్ ఫొటోలు రెండు సెట్ల జీరాక్స్‌తో ఈ నెల 15న ఉదయం 11గంటలలోగా హాజరుకావాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొండమల్లేపల్లి : 2025–2026 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నల్లగొండ రీజియన్ ప్రాంతీయ సమన్వధికారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిర్యాలగూడలోని అవంతిపురంలో ఈనెల 15న బాలురకు, 16న, బాలికలకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు పూర్తిస్థాయి ధ్రువీకరణ పత్రాలతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని కోరారు. బైపీసీ, ఎంపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

బీఎస్ఎఫ్ జవాన్‌కు సన్మానం

త్రిపురారం : మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన పాలిశెట్టి మహేష్ బీఎస్ఎఫ్ జవాన్‌గా విధులు నిర్వర్తిస్తూ సెలవుల కారణంగా బెజ్జికల్‌లో ఇంటి వద్ద ఉంటున్నాడు. భారత్, పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో జవాన్‌కు భారత ప్రభుత్వం సెలవులు రద్దు చేయడంతో సైన్యంలోకి తిరిగి వెళ్తున్న మహేశ్‌ను జాతీయ గీతాలాపన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జవాన్ మహేశ్‌తో పాటు తల్లిదండ్రులను శాలువాలు కప్పి సన్మానించి పంపారు. కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


జవాన్, తల్లిదండ్రులను న్మానిస్తున్న జాతీయ గీతాలాపన కమిటీ సభ్యులు

వైభవంగా గంగమ్మ జాతర

త్రిపురారం : మండల కేంద్రంలోని గంగమ్మ దేవాలయ జాతరను సోమవారం యాదవులు అంగరంగవైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరు కొత్త కుండలలో వండిన భోనాలతో ఆలయం వద్దకు వచ్చి గంగమ్మ తల్లికి నైవేద్యంగా సమర్పించారు. గంగమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా ప్రతి ఇంటికి బంధువుల రావడంతో గ్రామంలో కోలాహలం నెలకొంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌లు హాజరై గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. యాదవులు వారిని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, త్రిపురారం మాజీ సర్పంచ్ అనముల శ్రీనివాస్‌రెడ్డి, అనుముల శ్యాం సుందర్ రెడ్డి, పీబీ శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీనివాస్, పీబీ రవి, అలంపల్లి జానయ్య, సుదాకర్ రెడ్డి, అనుముల వెంకట్‌రెడ్డి, బాతుగు నాగయ్య, రామలింగం, వీరయ్య యాదవులు పాల్గొన్నారు.


గంగమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డిని సన్మానిస్తున్న యాదవులు

వాహనదారులకు పెట్రోల్ పాట్లు

- పెద్దవూర మండల సమీప బంకుల్లో నో స్టాక్ బోర్డు
- బ్లాక్‌లో లీటర్ రూ.130కి విక్రయం
- పెట్రోల్ కోసం 15కిలోమీటర్లు వెళ్తున్న వాహనదారులు

పెద్దవూర : మండల ప్రజలు పెట్రోల్ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో మూడు పెట్రోల్ బంక్‌లు ఉండగా ఏ ఒక్క బంక్‌లోనూ పెట్రోల్ విక్రయించడం లేదు. ఇరుకు వంతెన సమీపంలోని ఛత్రపతి శివాజీ పెట్రోల్ బంక్‌ను గత పదిహేను రోజులుగా మరమ్మతులు చేస్తున్నారు. ఈ బంక్‌లో కేవలం డీజిల్ మ్రాతమే విక్రయిస్తున్నారు. నాయినివాని కుంటస్టేజీ సమీపంలో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ సైతం నెల రోజులుగా మూత పడిఉంది. దేవరకొండ రోడ్డులోని వ్యవసాయ సబ్ మార్కెట్ సమీపంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ అప్పుడప్పుడు తీస్తున్నారు. కాగా ఈ బంక్‌లోనే పెట్రోల్ లభిస్తుండటంతో మండల ప్రజలు పెట్రోల్ పోయించుకుని వెళ్తున్నారు. గత రెండు రోజులుగా ఆ బంక్‌లోనూ నో స్టాక్ బోర్డు పెట్టారు. సుదూర ప్రాంతాల నుంచి పెట్రోల్‌కు వచ్చిన వాహనదారులు నో స్టాక్ బోర్డు పెట్టడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. మండల కేంద్రం నుంచి జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారితో పాటు నాగార్జునసాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారి కూడా వెళ్తుండటంతో వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో పెద్దవూరలో పెట్రోల్ పోయించుకుందాములే అని నమ్మకంతో వచ్చిన వాహనదారులు పెట్రోల్ అయిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో అధిక రేటుకు బ్లాక్‌లో కొనుగోలు చేసి పోసుకోవాల్సి వస్తుంది. ఇదే అదనుగా చేసుకుని బ్లాక్‌లో లీటర్ పెట్రోల్‌ను రూ.130లకు విక్రయిస్తున్నారు. బ్లాక్‌లోనైనా కొనుగోలు చేయాలి లేదంటే 14 కిలోమీటర్ల దూరంలోని హాలియాకు గాని, ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సీమానాయక్‌తండా వద్దకు గాని, లేదంటే 15కిలోమీటర్ల దూరంలో ఉన్న అంగడిపేట స్టేజీ వద్దకు వెళ్లి పెట్రోల్ విక్రయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి పెట్రోల్ బంక్‌లలో పెట్రోల్ విక్రయించేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.


పెద్దవూరలో నోస్టాక్ బోర్డు పెట్టిన పెట్రోల్ బంక్ నిర్వాహకులు

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. సోమవారం దేవరకొండ మండలం తూర్పుపల్లి నుంచి కొమ్మేపల్లి వరకు రూ.2.70 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు, మహబూబ్‌నగర్ జాతీయ రహదారి నుంచి దొరోజు తండా వరకు రూ.1.60కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజాప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సంక్షేమమే ఎజెండాగా ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నాయిని జమునమాధవ రెడ్డి, ఎంపీ సిరాజ్‌ఖాన్,ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్, పల్లా నర్సింహారెడ్డి, లోకసాని శ్రీధర్ రెడ్డి, శిరందాసు కృష్ణయ్య, జూలూరి ధనలక్ష్మీ, కొర్ర రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.


బీటీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం


రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

మిర్యాలగూడ : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు అన్నారు. సోమవారం దామరచర్ల మండలంలోని దిలావర్‌పూర్– కొత్తగూడెం డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేసి ప్రారంభించి మాట్లాడారు. దిలావర్‌పూర్ గ్రామం నుంచి వయా మిట్టగూడెం, కొత్తగూడెం గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు రూ.9కోట్ల నిధులను విడుదల చేసి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా త్వరలోనే ఇందిరమ్మ కాలనీ నుంచి దిలావర్‌పూర్ వరకు రూ.11కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులను, అదేవిధంగా మిర్యాలగూడ నుంచి వయా టీక్యాతండా, కొత్తపేట, గోన్యాతండా, కేజేఆర్ కాలనీ, కెతావత్‌తండా, దిలావర్‌పూర్ వరకు రూ.15కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు త్వరలోనే శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీముత్యాలమ్మ తల్లి జాతరలో వారు పాల్గొని అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, కొమ్ము దాసు తదితరులు పాల్గొన్నారు.

శేష రచనల్లో సామాజిక పాసంగికత

నాగార్జునసాగర్ : సామాజిక ,ఆర్థిక, రాజకీయ అంశాలకు శేష రచనలకు పాసంగికత ఉందని సమూహ సెక్యులర్ రైటర్స్ జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. సోమవారం నాగార్జునసాగర్‌లోని దాసి కళాకేంద్రంలో ఆ కళా కేంద్రం చైర్మన్ మోహన్‌రాజు అధ్యక్షతన నిర్వహించిన శేష స్మారకోపాన్యాసంలో ఆయన మాట్లాడారు. విద్యా, వైద్య రంగాలు ప్రైవేటీకరణతో మానవ విలువలు విధ్వంసమవుతున్నాయని, భవిష్యత్ తరం నాశనమవుతుందన్నారు. ఈ వ్యవస్థను మార్చడానికి కళాకారులు ఎటువైపు అంటూ నిలదీశారు. రచయితగా ఉద్యమకారుడిగా విద్యావేత్తగా శ్రీశ్రీ కలలు గన్న ‘మరో ప్రపంచం’ కోసం ఆ కవితను చదివితే సరిపోదన్నారు. ఆయన స్ఫూర్తితో సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శేష రచనలు ఆయనతో స్నేహం చేసిన దాసి ఫొటోగ్రఫీ చిత్రాలు ప్రేరిపితం చేసిన వారి కృషిని మరువకుండా దాసి కళాకేంద్రం వారి ఆలోచన ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందన్నారు. ఈ సమావేశంలో కార్టూనిస్టు నర్సిం, మట్టిమనిషి, పాండురంగారావు, కిరణ్మయి, స్వతంత్ర, శ్రీనివాస్, సమతప్రసాద్, బాలేశ్వర్, హరి, చక్రి, స్వతంత్రబాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం దాసి సుదర్శన్ స్మారక కళాట్రస్ట్ అధ్యక్షుడిగా యూవి మహారాజ్, శాశ్వత అధ్యక్షురాలిగా స్వతంత్ర, సభ్యులుగా సమతాప్రసాద్, చెన్నూరు రంగారావు, కిరణ్మయి, రేఖఅజయ్, శ్రీనివాస్‌లు నియమితులయ్యారు.


శేష పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కళాకారులు

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

హాలియా : పట్టణంలోని సాయిప్రతాప్‌నగర్ కాలనీలోని ఆలయంలో శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవిల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానాచార్యులు గోవర్ధన రాఘవాచార్యులు, శ్రీరామాచార్యులు ఆధ్వర్యంలో స్వామివార్ల తిరుకల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, నృసింహ మూలమంత్ర హోమం, విశ్వక్షేణ ఆరాధన, పుణ్యాహవాచనం, కంకణ ధారణ పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుందూరు వెంకట్‌రెడ్డి, పీత వెంకటేశ్వరరాజు, చవాకుల రాజు, తిరుపతినాయుడు, భాగ్య, సరస్వతి, స్వాతి, అరుణ, వరలక్ష్మి ఉన్నారు.


వేంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం


పెద్దఅడిశర్లపల్లి : ఘనపురంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం గుడిపల్లి మండలంలోని ఘనపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కు లేక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రభుత్వానికి అందాల పోటీపై ఉన్న శ్రద్ధ రైతుల ధాన్యం కొనుగోలు మీద లేదన్నారు. ప్రభుత్వం రైతుల నుంచి 3 కేజీల ధాన్యం కట్ చేస్తున్నారని ఆరోపించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వల్లపు రెడ్డి, మునగాల అంజిరెడ్డి, అర్వపల్లి నర్సింహ, ఎర్ర యాదగిరి, సుధాకర్‌గౌడ్, శ్రీను, కృష్ణారెడ్డి, కర్నాటి రవి తదితరులున్నారు.


దేవరకొండ : నర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేస్తున్న రవీంద్రకుమార్

నర్సింహారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

దేవరకొండ : మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలో నాయిని నర్సింహారెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ నర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప ప్రజానాయకుడు అని పేర్కొన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు దేవరకొండ అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్కమళ్ల బాలయ్య, బొడ్డుపల్లి కృష్ణ, రాములు, లోహిత్‌రెడ్డి, చంద్రమౌళీ, చాట్ల రాములు, ఇద్దయ్య, రాములు, లక్ష్మణ్, మధు, బాబా, రిజ్వాన్, రాజేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.